# యెహోషువ 24వ అధ్యాయము

## మరణమునకు ముందు యెహోషువ ఉపన్యాసము

1 యెహోషువ ఇశ్రాయేలీయుల గోత్రముల వారినందరిని షెకెములో పోగుచేసి, వారి పెద్దలను వారి ప్రధానులను వారి
న్యాయాధిపతులను వారి నాయకులను పిలిపింపగా వారు వచ్చి దేవుని సన్నిధిని నిలిచిరి. 2 యెహోషువ జనులందరితో ఇట్లనెను –
ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా చెప్పునదేమనగా – ఆదికాలము నుండి మీ పితరులు, అనగా అబ్రాహాముకును నాహోరుకును
తండ్రియైన తెరహు కుటుంబీకులు నది (యూఫ్రటీసు) అద్దరిని నివసించి యితర దేవతలను పూజించిరి. 3 అయితే నేను నది అద్దరి
నుండి మీ పితరుడైన అబ్రాహామును తోడుకొని వచ్చి కనాను దేశమందంతట సంచరింపజేసి, అతనికి సంతానమును విస్తరింపజేసి,
అతనికి ఇస్సాకును ఇచ్చితిని. 4 ఇస్సాకునకు నేను యాకోబు ఏశావుల నిచ్చితిని. శేయీరు మన్యములను స్వాధీనపరచు కొనునట్లు
వాటిని ఏశావుకిచ్చితిని. యాకోబును అతని కుమారులును ఐగుప్తులోనికి దిగిపోయిరి. 5 తరువాత నేను మోషే అహరోనులను పంపి,
దాని మధ్యను నేను చేసిన క్రియల వలన ఐగుప్తీయులను హతము చేసి మిమ్మును వెలుపలికి రప్పించితిని. 6 నేను ఐగుప్తులో నుండి
మీ తండ్రులను రప్పించినప్పుడు మీరు సముద్రము నొద్దకు రాగా ఐగుప్తీయులు రథములతోను రౌతులతోను మీ తండ్రులను ఎఱ్ఱ
సముద్రము వరకు తరిమిరి. 7 వారు యెహోవాకు మొఱపెట్టినప్పుడు ఆయన మీకును ఐగుప్తీయులకును మధ్య చీకటి కల్పించి సము
ద్రమును వారిమీదికి రప్పించి వారిని ముంచివేసెను. ఐగుప్తు దేశములో నేను చేసినదానిని మీరు కన్నులార చూచితిరి. అటు తరువాత
మీరు బహుదినములు అరణ్యములో నివసించితిరి. 8 యొర్దాను అద్దరిని నివసించిన అమోరీయుల దేశమునకు నేను మిమ్మును
రప్పించినప్పుడు వారు మీతో యుద్ధముచేయగా నేను మీ చేతికి వారిని నశింపజేసితిని. 9 తరువాత యోయాబురాజును సిప్పోరు
కుమారుడునైన బాలాకు లేచి ఇశ్రాయేలీయులతో యుద్ధము చేసి మిమ్ము శపించుటకు బెయోరు కుమారుడైన బిలామును పిలువనంపగా
10 నేను బిలాము మనవి విననొల్లనైతిని గనుక అతడు మిమ్మును దీవించుచునే వచ్చెను. అతని చేతినుండి నేనే మిమ్మును విడిపించి
తిని. 11 మీరు యొర్దాను దాటి యెరికో దగ్గరకు వచ్చినప్పుడు యెరికోకు యజమానులగు అమోరీయులు పెరిజ్జీయులు కనానీయులు
హిత్తీయులు గిర్గాషీయులు హివ్వీయులు యెబూసీయులనువారు మీతో యుద్ధము చేయగా నేను వారిని మీ చేతికప్పగించితిని.
12 మరియు నేను మీకు ముందుగా కందిరీగలను పంపితిని; నీ ఖడ్గము కాదు నీ విల్లుకాదు గాని అవే అమోరీయుల రాజులనిద్దరిని
తోలివేసెను. మీరు సేద్యముచేయని దేశమును 13మీరు కట్టని పట్టణమునలు మీకిచ్చియున్నాను. మీరు వాటిలో నివసించుచున్నారు.
మీరు నాటని ద్రాక్షతోటల పండ్లను ఒలీవతోటల పండ్లను తినుచున్నారు. 14 కాబట్టి మీరు యెహోవాయందు భయభక్తులుగలవారై,
ఆయనను నిష్కపటముగాను సత్యముగాను సేవించుచు, మీ పితరులు నది అద్దరిని ఐగుప్తులోను సేవించిన దేవతలను తొలగద్రోసి
యెహోవానే సేవించుడి.

**Joshua 24** : ***God's benefits to their fathers.*** 24:1 And Joshua gathered all the tribes of Israel to Shechem, and called for the elders of Israel, and for their heads, and for their judges, and for their officers; and they presented themselves before God. 24:2 And Joshua said unto all the people, Thus saith the LORD God of Israel, Your fathers dwelt on the other side of the flood in old time, *even* Terah, the father of Abraham, and the father of Nachor: and they served other gods. 24:3 And I took your father Abraham from the other side of the flood, and led him throughout all the land of Canaan, and multiplied his seed, and gave him Isaac. 24:4 And I gave unto Isaac Jacob and Esau: and I gave unto Esau mount Seir, to possess it; but Jacob and his children went down into Egypt. 24:5 I sent Moses also and Aaron, and I plagued Egypt, according to that which I did among them: and afterward I brought you out. 24:6 And I brought your fathers out of Egypt: and ye came unto the sea; and the Egyptians pursued after your fathers with chariots and horsemen unto the Red sea. 24:7 And when they cried unto the LORD, he put darkness between you and the Egyptians, and brought the sea upon them, and covered them; and your eyes have seen what I have done in Egypt: and ye dwelt in the wilderness a long season. 24:8 And I brought you into the land of the Amorites, which dwelt on the other side Jordan; and they fought with you: and I gave them into your hand, that ye might possess their land; and I destroyed them from before you. 24:9 Then Balak the son of Zippor, king of Moab, arose and warred against Israel, and sent and called Balaam the son of Beor to curse you: 24:10 But I would not hearken unto Balaam; therefore he blessed you still: so I delivered you out of his hand. 24:11 And ye went over Jordan, and came unto Jericho: and the men of Jericho fought against you, the Amorites, and the Perizzites, and the Canaanites, and the Hittites, and the Girgashites, the Hivites, and the Jebusites; and I delivered them into your hand. 24:12 And I sent the hornet before you, which drave them out from before you, *even* the two kings of the Amorites; *but* not with thy sword, nor with thy bow. 24:13 And I have given you a land for which ye did not labour, and cities which ye built not, and ye dwell in them; of the vineyards and oliveyards which ye planted not do ye eat. 24:14 Now therefore fear the LORD, and serve him in sincerity and in truth: and put away the gods which your fathers served on the other side of the flood, and in Egypt; and serve ye the LORD.

## షెకెములో యెహోషువ ప్రజలతో నిబంధన

15 యెహోవాను సేవించుట మీ దృష్టికి కీడని తోచిన యెడల మీరు ఎవని సేవించెదరో, నది అద్దరిని మీ పితరులు
సేవించిన దేవతలను సేవించెదరో, అమోరీయుల దేశమున మీరు నివసించుచున్నారే వారి దేవతలను సేవించెదరో నేడు మీరు కోరు
కొనుడి; మీరెవరిని సేవింప కోరుకొనినను నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము అనెను 16 అందుకు ప్రజలు –
యెహోవాను విసర్జించి యితర దేవతలను సేవించిన యెడల మేము శాపగ్రస్తుల మగుదుము గాక. 17 ఐగుప్తుదేశమను దాసుల
గృహములోనుండి మనలను మన తండ్రులను రప్పించి, మన కన్నుల యెదుట ఆ గొప్ప సూచకక్రియలను చేసి, మనము నడిచిన
మార్గములన్నిటిలోను, మనము వెళ్లిన ప్రజలందరిమధ్యను మనలను కాపాడిన యెహోవాయే మన దేవుడు. 18 యెహోవా ఆ దేశములో
నివసించిన అమోరీయులు మొదలైన ప్రజలందరు మనయెదుట నిలువకుండ వారిని తోలివేసినవాడు; యెహోవానే సేవించెదము;
ఆయనయే మా దేవుడని ప్రత్యుత్తరమిచ్చిరి. 19 అందుకు యెహోషువ – యెహోవా పరిశుద్ధ దేవుడు, రోషముగల దేవుడు, ఆయన
మీ అపరాధములను మీ పాపములను పరిహరింపనివాడు, మీరాయనను సేవింపలేరు. 20 మీరు యెహోవాను విసర్జించి అన్య
దేవతలను సేవించిన యెడల ఆయన మీకు మేలు చేయువాడైనను మనస్సు త్రిప్పుకొని మీకు కీడుచేసి మిమ్మును క్షీణింపజేయుననగా
21 జనులు – అట్లు కాదు, మేము యెహోవానే సేవించెదమని యెహోషువతో చెప్పిరి. 22 అప్పుడు యెహోషువ – మీరు యెహోవానే
సేవించెదమని ఆయనను కోరుకున్నందుకు మిమ్మునుగూర్చి మీరే సాక్షులైయున్నారనగా వారు – మేము సాక్షులమే అనిరి. 23 అందు
కతడు – ఆలాగైతే మీ మధ్యనున్న అన్యదేవతలను తొలగద్రోసి, ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా తట్టు మీ హృదయమును
త్రిప్పుకొనుడని చెప్పెను. 24 అందుకు జనులు – మన దేవుడైన యెహోవానే సేవించెదము, ఆయన మాటయే విందుమని యెహో
షువతో చెప్పిరి. 25 అట్లు యెహోషువ ఆ దినమున ప్రజలతో నిబంధన చేసి వారికి షెకెములో కట్టడను విధిని నియమించి 26 దేవుని
ధర్మశాస్త్ర గ్రంథములో ఆ వాక్యములను వ్రాయించి పెద్ద రాతిని తెప్పించి యెహోవా పరిశుద్ధ స్థలములోనున్న సింధూర వృక్షము క్రింద
దాని నిలువబెట్టి 27 జనులందరితో ఇట్లనెను – ఆలోచించుడి, యెహోవా మనతో చెప్పిన మాటలన్నియు ఈ రాతికి వినబడెను గనుక
అది మనమీద సాక్షిగా ఉండును. 28 అప్పుడు యెహోషువ ప్రజలను తమ స్వాస్థ్యములకు వెళ్లనంపెను.

***Joshua renews the covenant between the people and God.*** 24:15 And if it seem evil unto you to serve the LORD, choose you this day whom ye will serve; whether the gods which your fathers served that *were* on the other side of the flood, or the gods of the Amorites, in whose land ye dwell: but as for me and my house, we will serve the LORD. 24:16 And the people answered and said, God forbid that we should forsake the LORD, to serve other gods; 24:17 For the LORD our God, he *it is* that brought us up and our fathers out of the land of Egypt, from the house of bondage, and which did those great signs in our sight, and preserved us in all the way wherein we went, and among all the people through whom we passed: 24:18 And the LORD drave out from before us all the people, even the Amorites which dwelt in the land: *therefore* will we also serve the LORD; for he *is* our God. 24:19 And Joshua said unto the people, Ye cannot serve the LORD: for he *is* an holy God; he *is* a jealous God; he will not forgive your transgressions nor your sins. 24:20 If ye forsake the LORD, and serve strange gods, then he will turn and do you hurt, and consume you, after that he hath done you good. 24:21 And the people said unto Joshua, Nay; but we will serve the LORD. 24:22 And Joshua said unto the people, Ye *are* witnesses against yourselves that ye have chosen you the LORD, to serve him. And they said, *We are* witnesses. 24:23 Now therefore put away, *said he,* the strange gods which *are* among you, and incline your heart unto the LORD God of Israel. 24:24 And the people said unto Joshua, The LORD our God will we serve, and his voice will we obey. 24:25 So Joshua made a covenant with the people that day, and set them a statute and an ordinance in Shechem. 24:26 And Joshua wrote these words in the book of the law of God, and took a great stone, and set it up there under an oak, that *was* by the sanctuary of the LORD. 24:27 And Joshua said unto all the people, Behold, this stone shall be a witness unto us; for it hath heard all the words of the LORD which he spake unto us: it shall be therefore a witness unto you, lest ye deny your God. 24:28 So Joshua let the people depart, every man unto his inheritance.

## యెహోషువ మరణము

29 ఈ సంగతులు జరిగిన తరువాత నూను కుమారుడును యెహోవా దాసుడునైన యెహోషువ నూటపది సంవత్సరముల
వయస్సుగలవాడై మృతినొందెను. 30 అతని స్వాస్థ్యపు సరిహద్దులోగానున్న తిమ్నత్సెరహులో అతడు పాతిపెట్టబడెను. అది ఎఫ్రాయిమీ
యుల మన్యములోని గాయషు కొండకు ఉత్తరదిక్కున నున్నది. 31 యెహోషువ దినములన్నిటనను యెహోషువ తరువాత ఇంక బ్రతికి
యెహోవా ఇశ్రాయేలీయులకొరకు చేసిన క్రియలన్నిటిని ఎరిగిన పెద్దల దినములన్నిటను ఇశ్రాయేలీయులు యెహోవాను సేవించుచు
వచ్చిరి. 32 ఇశ్రాయేలీయులు ఐగుప్తులోనుండి తెచ్చిన యోసేపు ఎముకలను షెకెములో, అనగా యాకోబు నూరు వరహాలకు షెకెము
తండ్రియైన హమోరు కుమారులయొద్ద కొనిన చేని భాగములో వారు పాతిపెట్టిరి. అవి యోసేపు పుత్రులకు ఒక స్వాస్థ్యముగా ఉండెను.
33 మరియు అహరోను కుమారుడైన ఎలియాజరు మృతినొందినప్పుడు ఎఫ్రాయిమీయుల మన్యప్రదేశములో అతని కుమారుడైన
ఫీనెహాసునకు ఇయ్యబడిన ఫీనెహాసుగిరిలో జనులు అతని పాతిపెట్టిరి.

***Joshua's death, Joseph's bones buried, The state of Israel.*** 24:29 And it came to pass after these things, that Joshua the son of Nun, the servant of the LORD, died, *being* an hundred and ten years old. 24:30 And they buried him in the border of his inheritance in Timnath-serah, which *is* in mount Ephraim, on the north side of the hill of Gaash. 24:31 And Israel served the LORD all the days of Joshua, and all the days of the elders that overlived Joshua, and which had known all the works of the LORD, that he had done for Israel. 24:32 And the bones of Joseph, which the children of Israel brought up out of Egypt, buried they in Shechem, in a parcel of ground which Jacob bought of the sons of Hamor the father of Shechem for an hundred pieces of silver: and it became the inheritance of the children of Joseph. 24:33 And Eleazar the son of Aaron died; and they buried him in a hill *that pertained to* Phinehas his son, which was given him in mount Ephraim.